
A DYNAMIC FILM WEEKLY

# చిత్రాంజలి

శుక్రవారం 28 ఫిబ్రవరి 2025

వెల: రూ.40/-




INDIAN CINEMA'S INDUSTRY HIT
MYTHRI MOVIE MAKERS
Sukumar writings
RECORDS
RAPA
RAPAA
1871 CRS
WORLDWIDE GROSS
ICON STAR
ALLU ARJUN
PUSHPA 2
THE RULE
SUKUMAR
NAVEEN YERNENI Y RAVI SHANKAR
DEVI SRI PRASAD
district
FANIZM

A DYNAMIC FILM WEEKLY
చిత్రాంజలి
సంపుటి: 25 - సంచిక: 10
28 ఫిబ్రవరి 2025
20 పేజీలు వెల: రూ.40/-

ఎడిటర్ & పబ్లిషర్
ఏదుల జయప్రకాష్

డిజైనర్
వాసు N.S. పంట

కార్యాలయం:
చిత్రాంజలి
# 3, ఫిలింనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాంప్లెక్స్, ఫిలింనగర్,
హైదరాబాద్- 500 096.
ఫోన్: 90596 48415

E-mail:
chitranjali2@gmail.com

# విశ్వంభర

## హైదరాబాద్‌లో మ్యాసీవ్ సెట్‌లో మెగాస్టార్ చిరంజీవి ఇంట్రో సాంగ్ షూటింగ్

మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ సోషియో-ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' సినిమా టీజర్ విడుదలైన తర్వాత హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి, ఈ సినిమా కోసం రూపొందించిన మెస్మరైజింగ్ వరల్డ్ కోసం ఓ అవగాహన కల్పించింది. ప్రతిష్టాత్మక యువి క్రియేషన్స్ బ్యానర్ పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ సినిమా గ్రేట్ విజువల్ వండర్‌గా రూపొందుతోంది.





సినిమా ప్రొడక్షన్ పూర్తి కావస్తోంది, తాజా షెడ్యూల్‌లో చిరంజీవి ఇంట్రడక్షన్ సాంగ్ హైదరాబాద్‌లోని శంకర్‌పల్లిలో ఒక అద్భుతమైన సెట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ పాట కోసం ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్ ఓ మ్యాసీవ్ సెట్‌ని రూపొందించారు.

ఎంఎం కీరవాణి ఈ పాట కోసం పవర్ ఫుల్ మాస్ అంథమ్ కంపోజ్ చేయగా, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం రాశారు. ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ శోభి మాస్టర్ డ్యాన్స్ మూమెంట్స్‌ని పర్యవేక్షిస్తున్నారు. సాంగ్ షూట్ నుంచి విడుదలైన ఇమేజ్ చిరంజీవిని కూల్ అండ్ స్టైలిష్‌గా, షేడ్స్‌తో కారు దిగి షార్ప్ లుక్స్‌తో ప్రజెంట్ చేస్తోంది.

బ్లాక్‌బస్టర్ బింబిసారతో అద్భుతమైన అరంగేట్రం చేసిన దర్శకుడు వశిష్ట 'విశ్వంభర' కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. ఇది తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా భావిస్తాన్నారు. తన అభిమాన హీరో చిరంజీవితో కలిసి ఒక అద్భుతమైన ప్రపంచాన్ని సృష్టించారు, ఇది ఒక విజువల్ వండర్ అని హామీ ఇస్తోంది. అగ్రశ్రేణి VFX, హై-ఆక్టేన్ యాక్షన్, ఎమోషన్స్ ఆకట్టుకునే డ్రామాను బ్లెండ్ చేస్తోంది.

ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు, కునాల్‌కపూర్ ఒక ముఖ్యమైన పాత్రను పోషించారు. సినిమాటోగ్రాఫర్ చోటా కె.నాయుడు అద్భుతమైన విజువల్స్ అందిస్తుండగా, లెజెండరీ ఎంఎం కీరవాణి ఈ ప్రాజెక్ట్‌కు సంగీతం సమకూరుస్తున్నారు.

# పుష్ప-2 వరల్డ్‌వైడ్‌గా రూ.1,871 కోట్ల గ్రాస్ వసూలు

## ఫైనల్ వసూళ్లను అధికారికంగా ప్రకటించిన మేకర్స్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన పుష్ప-2: ది రూల్ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు కొల్లగొట్టింది. గతేడాది డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా విడుదలైన ఈ సినిమా ఇప్పటివరకు రూ. 1,871 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఈ మేరకు మేకర్స్ కలెక్షన్స్ ను అధికారికంగా ప్రకటిస్తూ ఓ ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేశారు.




ఇండియన్ సినిమా ఇండస్ట్రీ హిట్ అని మేకర్స్ పేర్కొన్నారు. ఇక ఈ సినిమా విడుదలైన మొదటి రోజే రూ. 294 కోట్లు గ్రాస్ వసూలు చేసి మొదటిరోజు అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన ఇండియన్ సినిమాగా నిలిచిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మూడు రోజుల్లోనే రూ. 500 కోట్ల గ్రాస్ దాటింది. అనంతరం ఆరు రోజుల్లోనే రూ. వెయ్యి కోట్లు కలెక్ట్ చేసి సరికొత్త రికార్డు సృష్టించింది.

మూవీని లెక్కల మాస్టారు సుకుమార్ తెరకెక్కించగా ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. ప్రస్తుతం కొన్ని థియేటర్లతో పాటు నెట్‌ఫ్లిక్స్‌లోనూ పుష్ప-2 స్ట్రీమింగ్ అవుతోంది.

# నా ఉద్దేశం అది కాదు : ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్

ఇటీవల "డ్రాగన్" సినిమా ఈవెంట్‌లో తాను తెలుగు హీరోయిన్స్ గురించి సరదాగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకుని ప్రచారం చేస్తున్నారని అన్నారు సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్. తాను ఇప్పటిదాకా 8, 9 మంది తెలుగు అమ్మాయిలను హీరోయిన్స్‌గా పరిచయం చేశానని, 12, 13 మంది తెలుగు హీరోయిన్స్‌తో పనిచేశానని ఆయన అన్నారు. ఇంతమంది తెలుగు అమ్మాయిలను హీరోయిన్స్‌గా పరిచయం చేసిన అతి కొద్దిమంది నిర్మాతల్లో తానూ ఒకరని, హీరోయిన్స్‌తో పాటు చిత్ర పరిశ్రమలోని అన్ని క్రాఫ్టుల్లో 25 మంది తెలుగు అమ్మాయిలను పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎస్ కేఎన్ తెలిపారు.

ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్ మాట్లాడుతూ డ్రాగన్ సినిమా ఈవెంట్‌లో తెలుగు అమ్మాయిల గురించి నేను జోక్ చేస్తూ మాట్లాడిన మాటలను స్టేట్ మెంట్ ఇచ్చినట్లు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. తెలుగు అమ్మాయిలతో నేను పనిచేయను, తెలుగు అమ్మాయిలకు అవకాశాలు ఇవ్వొద్దు, తెలుగు అమ్మాయిలతో ఇబ్బందులు అని నేను అన్నట్లు హెడ్డింగ్స్ పెట్టి కొన్ని వెబ్‌సైట్స్, యూట్యూబ్ ఛానెల్స్ తప్పుగా ప్రచారం చేస్తున్నాయి. నేను ఇప్పటిదాకా 8, 9 మంది తెలుగు అమ్మాయిలను (రశ్మి, ఆనంది–ఈ రోజుల్లో, మానస –రొమాన్స్, ప్రియాంక జవాల్కర్–టాక్సీవాలా, హారిక (సంతోష్ శోభన్ అప్ కమింగ్ మూవీ), ఐశ్వర్య – (అప్ కమింగ్ మూవీ), కుషిత (3 రోజెస్) హీరోయిన్స్‌గా పరిచయం చేశాను, ఇషా రెబ్బా, ప్రియా వడ్లమాని, ఇనయా వంటి 12, 13 మంది తెలుగు హీరోయిన్స్‌తో పనిచేశాను. నేను వర్క్‌చేసిన వారిలో 80 పర్సెంట్ తెలుగు అమ్మాయిలే. ఇటీవల



కాలంలో ఇంతమంది తెలుగు అమ్మాయిలను హీరోయిన్స్‌గా పరిచయం చేసిన అతి కొద్దిమంది నిర్మాతల్లో నేనూ ఒకరిని. హీరోయిన్స్‌గానే కాదు డైరెక్షన్, రైటర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, ఆర్ట్ డైరెక్టర్..ఇలా చిత్ర పరిశ్రమలోని అన్ని క్రాఫ్టుల్లో 25 మంది తెలుగు అమ్మాయిలను పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. త్వరలోనే ఆ టార్గెట్ రీచ్ అవుతాను. నేను నిర్మించే చిత్రాల్లో హీరోయిన్స్‌గా ఫస్ట్ ప్రాధాన్యత తెలుగు అమ్మాయిలకే ఇస్తాను. నేను ఇప్పుడు చేస్తున్న మూడు సినిమాల్లో తెలుగు అమ్మాయిలే హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. అలాగే ఆర్ట్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, రైటర్‌గా కూడా తెలుగు అమ్మాయిలనే తీసుకున్నాం. నేను నిర్మించే చిత్రాల్లో హీరోయిన్స్‌గా ఫస్ట్ ప్రాధాన్యత తెలుగు అమ్మాయిలకే ఇస్తాను. అన్నారు.




## చాలా కాలం తరువాత ఓ మంచి పాత్రను చేశాననే సంతృప్తి కలిగింది..

### 'బ్రహ్మ ఆనందం' సక్సెస్ మీట్‌లో బ్రహ్మానందం

మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మ ఆనందం' అనే చిత్రం ఫిబ్రవరి 14న వచ్చింది. పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హెూలక్కల్ కీలక పాత్రల్లో కనిపించారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో ఈ చిత్రాన్ని రాహుల్‌యాదవ్ నక్కా నిర్మించగా.. నూతన దర్శకుడు Rvs నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో **పద్మశ్రీ అవార్డ్ గ్రహీత డా.బ్రహ్మానందం మాట్లాడుతూ..** 'బ్రహ్మ ఆనందం సినిమాను చూసిన వారంతా మా అబ్బాయి గురించే మాట్లాడుతున్నారు. మీ కన్నా.. మీ అబ్బాయి బాగా చేశాడని మెచ్చుకుంటూ ఉంటే తండ్రిగా నాకు చాలా సంతోషంగా అనిపించింది. కొత్త పాత్రలను చేయాలనే ఎప్పుడూ కోరుకుంటాను. నన్ను అభిమానించే ఆడియెన్స్‌కు ఏదైనా కొత్తగా అనిపించాలనే ఉద్దేశంలోనే సినిమాను చేస్తుంటాను. చాలాకాలం తరువాత ఓ మంచి సినిమాను, మంచి పాత్రను చేశాననే సంతృప్తి కలిగింది. ఆడియెన్స్‌ని థియేటర్లకు రప్పించే గొప్ప అంశాలేమీ ఇందులో లేవు. నేను, వెన్నెల కిషోర్, స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్, నా కొడుకు రాజా గౌతమ్‌లు మాత్రమే ఉన్నారు. 'మీరు చాలారోజుల తరువాత కనిపిస్తున్నారు కదా? అందుకే థియేటర్లకు జనాలు వస్తున్నారు' అని చాలా మంది చెబుతుంటే ఆనందంగా ఉంది. ఎప్పుడూ ఒకే రకమైన పాత్రలు కాకుండా రంగమార్తాండ లాంటి కారెక్టర్లు చేయాలని అనుకుంటున్నాను. నా మీద ప్రేమతో యంగ్ దర్శకులు వచ్చి.. ఒక్క రోజు పాత్ర ఉంది.. చేయండి సర్ అని అడుగుతుంటారు. అలా చేయడం వల్ల నాకు వచ్చిన నష్టం ఏమీ లేదు కదా?.. నేను ఆ పాత్ర చేస్తే వాళ్లకి ఉపయోగపడుతుంది కదా? అని నేను చిన్న పాత్రల్ని అయినా చేస్తున్నాను. నా కోసం ఇంత మంది థియేటర్‌కు వచ్చి సినిమా చూస్తున్నారు అని తెలిసి ఎంతో ఆనందమేస్తోంది' అని అన్నారు.

**హీరో రాజా గౌతమ్ మాట్లాడుతూ..** 'బ్రహ్మ ఆనందం సినిమాను చూసిన వారంతా నా గురించి మాట్లాడుతున్నారు. మా నాన్న ఇంట్లోనూ నాతో పాటు సరదాగా ఉంటారు. స్క్రీన్ మీదకు వచ్చే సరికి మాత్రం చాలా సీరియస్‌గా ఉండేది. మా నాన్న ఎప్పుడూ కూడా మా మీద ఒత్తిడి పెంచలేదు. అలా ఎందుకు చేశావ్.. ఇలా ఎందుకు చేశావ్ అని కాకుండా.. అన్నీ మా నిర్ణయాలకే ఆయన వదిలేస్తుంటారు. మళ్లీ ఇప్పుడు రాహుల్ గారితోనే ఓ సినిమాను చేస్తున్నాను. వైబ్ సినిమాలో మరింత కొత్తగా కనిపిస్తాను. మను తరువాత ధూత చేశాను. ఆ తరువాత బ్రేక్ అవుట్ చేశాను. మళ్లీ ఇప్పుడు ఈ మూవీని చేశాను. కంటిన్యూ పని అయితే చేస్తూనే ఉన్నాను. నేను పెట్టే ఎఫర్ట్స్‌ను మాత్రం నాన్న గారు గమనిస్తూనే ఉంటారు' అని అన్నారు.

**నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మాట్లాడుతూ..** 'ఈ మూవీకి మంచి మౌత్ టాక్ వచ్చింది. ఇప్పటి వరకు అన్ని చోట్లా షోలు ఫుల్ అవుతున్నాయి. మీడియా సహకారంతో ఇంకా ముందు వెళ్తుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.

**ఆర్.వి.సి.నిఖిల్ మాట్లాడుతూ..** 'బ్రహ్మ ఆనందం విషయంలో అందరూ హ్యాపీగా ఉన్నారు. థియేటర్‌కు వెళ్లి ఆడియెన్స్‌తో కలిసి సినిమాను చూశాం. మేం ఊహించని సీన్లలో కూడా నవ్వుతున్నారు. రీ రిలీజ్‌ల వల్ల మా సినిమాపై పెద్ద ప్రభావం చూపించలేదనిపిస్తోంది' అని అన్నారు.

## కాంత.. భాగ్యశ్రీ బోర్సే ఫస్ట్ లుక్

స్టన్నింగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే అప్ కమింగ్ మల్టీలింగ్వల్ ఫిల్మ్ 'కాంత'లో తన మెస్మరైజింగ్ ప్రజెన్స్ తో అలరించడానికి సిద్ధంగా ఉంది, ఇందులో ఆమె దుల్కర్ సల్మాన్ సరసన నటించింది. ప్రేమికుల దినోత్సవం కానుకగా చిత్రనిర్మాతలు ఈ చిత్రం నుండి ఆమె ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు.

ఫస్ట్ లుక్ పోస్టర్‌లో భాగ్యశ్రీ బోర్సే అద్భుతమైన సాంప్రదాయ గులాబీ రంగు చీరలో, క్లాసిక్ బ్యూటీగా కనిపించింది. ఆమె బంగారు ఆభరణాలతో అలంకరించుకోవడం రాయల్ ఎట్రాక్షన్ ని యాడ్ చేసింది. మంత్రముగ్ధమైన చిరునవ్వుతో ఆకట్టుకుంది. ఈ ఫస్ట్ లుక్ లో ఆమె ఒక క్లాసికల్ హీరోయిన్ ఎసెన్స్ ని ప్రజెంట్ చేస్తోంది.

దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్, ప్రఖ్యాత సురేష్ ప్రొడక్షన్స్ సహకారంతో రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా నిర్మాణంలో సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో కాంత రూపొందుతోంది. ఈ చిత్రంలో సముద్రఖని కీలక పాత్ర పోషిస్తున్నారు.

1950ల మద్రాస్ నేపథ్యంలో తెరకెక్కిన "కాంత" ఆ ఎరాలో మానవ సంబంధాలు, సామాజిక, సంక్లిష్టతలను ప్రజెంట్ చేస్తోంది.

ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. కాంతా గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో మస్ట వాచ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది.



## మోగ్లీ 2025 షూటింగ్ ప్రారంభం



తన తొలిచిత్రం 'కలర్‌ఫోటో'తో జాతీయ అవార్డు గెలుచుకున్న యంగెస్ట్ డైరెక్టర్ సందీప్ రాజ్, తన అప్ కమింగ్ ప్రాజెక్ట్ మోగ్లీ 2025తో మరో ఎమోషనల్ పవర్‌ఫుల్ నెరేటివ్‌ని తెరపైకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు. తన తొలి చిత్రం బబుల్‌గమ్ లో ఇంటెన్స్ యాక్షన్‌కు ప్రశంసలు అందుకున్న రోషన్ కనకాల తన వెర్సటాలిటీ ప్రజెంట్ చేసే పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న మోగ్లీ 2025 అద్భుతమైన ఫారెస్ట్ నేపథ్యంలో జరిగే సమకాలీన ప్రేమకథ. సాక్షి సాగర్ మడోల్కర్‌ను కథానాయికగా పరిచయం అవుతోంది. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుంది. అదే విషయాన్ని ఆసక్తికరమైన గన్ మేకింగ్ వీడియో ద్వారా అనౌన్స్ చేశారు.

అడవిలోని ప్రశాంతమైన డెప్త్‌లో దర్శకుడు సందీప్‌రాజ్ ఒక టెంట్ లోపల కూర్చుని, జాగ్రత్తగా తుపాకీని సిద్ధం చేస్తున్నాడు. అన్నీ సరిగ్గా అమర్చిన తర్వాత, అతను దానిని సాక్షికి అప్పగిస్తాడు, ఆమె సంకల్పం స్పష్టంగా కనిపిస్తుంది. రోషన్ అడుగుపెట్టి ఆమెతో కలిసి తమ లక్ష్యాన్ని గురి చేసుకునేందుకు ప్రయత్నిస్తుండగా సీన్ మారుతుంది. వారు కలిసి చేతులను స్థిరంగా ఉంచుకుంటూ, కాల్పులు జరుపుతారు. షాట్ మోగుతుండగా, స్క్రీన్‌లో అందరికీ హ్యాపీ వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు అని రావడం చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. వీడియో ఎనర్జీతో ప్రారంభమవుతుంది, థ్రిల్లింగ్ ఎడ్వెంచర్ ఫీలింగ్, లోతైన ప్రేమ అంతర్లీన భావనతో టోన్‌ని సెట్ చేస్తుంది. తుపాకీ తయారీ క్రమం సినిమా విస్తృత కథాంశంతో ముడిపడి ఉన్న లేయర్‌ని యాడ్ చేసింది.

నిర్మాత విశ్వ ప్రసాద్, దర్శకుడు సందీప్ రాజ్ ఈ వీడియోకు ఫ్రెష్, డైనమిక్ ఎనర్జీ జోడించారు, ఉత్తేజకరమైన, మోడరన్ సినిమా అనుభవాన్ని హామీ ఇస్తున్నారు. రోషన్ ఆకట్టుకునే ప్రజెన్స్ కట్టిపడేసింది. కాల భైరవ ఉత్తేజకరమైన నేపథ్య సంగీతం విజువల్స్ ఇంటన్సిటీని పెంచుతుంది.

స్క్రిప్ట్ రాయడానికి ఎనిమిది నెలలు, ప్రీ-ప్రొడక్షన్ దశకు ఏడు నెలలు పట్టిందని మేకర్స్ షేర్ చేశారు. వారు ఆరుగురు వినూత్న సాంకేతిక నిపుణులను కూడా పరిచయం చేశారు. ఈ చిత్రానికి రామ మారుతి. ఎం. సినిమాటోగ్రఫీ, కాల భైరవ సంగీతం, కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటింగ్, కిరణ్ మామిడి ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను పర్యవేక్షిస్తున్నారు, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. రామ మారుతి ఎం.రాధా కృష్ణ రెడ్డి సహ రచయితలుగా ఉన్నారు.

ప్రతిభావంతులైన తారాగణం, సాంకేతిక బృందంతో చిత్రీకరణ ప్రారంభించిన మోగ్లీ 2025 సినీ ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. మోగ్లీ 2025 ఈ సంవత్సరం చివర్లో విడుదల కానుంది.

# మజాకా మంచి ఎమోషన్స్ ఉన్న ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్

## హీరోయిన్ రీతూ వర్మ

**పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ రీతూ వర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.**



**ఈ సినిమా చేయడానికి మిమ్మని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి ?**

ప్రసన్నగారు ఈ కథ చెప్పినపుడు చాలా ఎంటర్‌టైనింగ్‌గా అనిపించింది. అదే సమయంలో కథ హై ఎమోషనల్ కోషేంట్‌గా వుంది. రెండు ఫీమేల్ క్యారెక్టర్స్‌కి కథలో చాలా ఇంపార్టెన్స్ వుంది. నరేషన్ చాలా నచ్చింది. త్రూ అవుట్ నవ్వుతూనే వున్నాను.

**సినిమాలో మీకు మెమరబుల్ మూమెంట్ అంటే ?**

సెకండ్ హాఫ్‌లో నాకు రావురమేష్‌గారికి ఓ సింగిల్ టేక్ సీన్ వుంది. ఆ రోజు షూట్ చేసినప్పుడు అవుట్ పుట్ విషయంలో అందరూ చాలా హ్యాపీ అయ్యారు. సీన్ చాలా అద్భుతంగా వచ్చింది. రావు రమేష్ గారు డబ్బింగ్ పూర్తి చేసి ఫోన్ చేశారు. ఆ సీన్ గురించి మాట్లాడుతూ.. 'చాలా అద్భుతంగా చేశావ్ అమ్మా..16 నా ఏళ్ల కెరీర్‌లో అలాంటి సీన్ చూడాలేదు' అని ఆయన చెప్పడం నాకు చాలా మెమరబుల్. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేస్తూ చేశాం. సెట్స్‌లో అందరూ ఎనర్జిటిక్‌గా వుండేవారు. అదే ఎనర్జీ ప్రమోషన్స్ లో కూడా కనిపిస్తుంది. బాటిల్ రీల్‌కి మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది.

**త్రినాథ్‌రావు గారి సినిమాలు ఎంటర్టైనింగ్‌గా వుంటాయి. ఈ సినిమా ఎలా వుండబోతోంది?**

ఫుల్ ఎంటర్ టైనింగ్‌గా వుండబోతోంది. లాట్స్ అఫ్ కామెడీ. హై ఆన్ ఎమోషన్. సాంగ్స్ చాలా గ్రాండియర్‌గా వుంటాయి. టీజర్ అందరికీ నచ్చింది. చాలా పాజిటివ్ వైబ్స్ వున్నాయి. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేశారు.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది ?**

ఇందులో యంగ్ కాలేజ్ గర్ల్‌గా కనిపిస్తా. బాల్యంలో ఎమోషనల్ కాన్ ఫ్లిక్ట్ వలన తనపై ఎలాంటి ఎఫెక్ట్ పడింది? సందీప్ క్యారెక్టర్‌తో తన రిలేషన్ షిప్ ?.. ఇలా చాలా ఇంట్రస్టింగ్ గా వుంటుంది. నా క్యారెక్టర్‌ని కొత్తగా ప్రజెంట్ చేశారు. ఇప్పటివరకూ చేయని క్యారెక్టర్‌లో కనిపిస్తా. ఆడియన్స్‌కి నచ్చుతుందనే నమ్మకం వుంది.

**సందీప్ కిషన్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

సందీప్‌గారు చాలా పాజిటివ్ పర్సన్. లవ్లీ కోస్టార్. చాలా ఎనర్జిటిక్‌గా వుంటా రు. చాలా సపోర్టివ్. ఆయనతో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్.

**అన్షు గారితో యాక్ట్ చేయడం ఎలా అనిపించింది ?**

తను చాలా పాజిటివ్ పర్సన్. చాలా హార్డ్ వర్కింగ్. తెలుగు క్లాసులు కూడా తీసుకుంది. తన కంబ్యాక్ గురించి నేనూ ఎక్సయిటెడ్‌గా ఎదురుచూస్తున్నాను.

**సాంగ్స్ షూటింగ్స్ ఎలా జరిగాయి ?**

సాంగ్స్‌ని చాలా ఎంజాయ్ చేశాను. పాటలన్నీటికీ మంచి రెస్పాన్స్ వచ్చింది. రావులమ్మ పాట కూడా చాలా బావొచ్చింది.

**డైరెక్టర్ త్రినాథ్ రావు గారి గురించి ?**

ఆయన చాలా జోవియల్ పర్సన్. చాలా ఎనర్జిటిక్‌గా వుంటారు. అందరినీ అదే ఎనర్జీతో ఉంచుతారు. టీం అంతా చాలా పాజిటివ్‌గా వుంటారు. ప్రతిరోజు ఒక పండగలా వుంటుంది. త్రినాథ్‌రావు, ప్రసన్న వెరీ గుడ్ కాంబో. ప్రసన్నగారు ప్రతిరోజు సెట్‌కి వచ్చేవారు. కామిక్ టైనింగ్‌లో ఆయన చాలా పర్టిక్యులర్.

**హాస్య మూవీస్ లో వర్క్ చేయడం గురించి?**

రాజేష్‌గారు, అనిల్‌గారు పాషనేట్ ప్రొడ్యూసర్స్. ఆడియన్స్‌కి క్యాలిటీ సినిమా ఇవ్వాలని చాలా హార్డ్‌వర్క్ చేశారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. వారి ప్రొడక్షన్‌లో మరో సినిమా చేయాలని వుంది.

**మీ డ్రీమ్ రోల్ ?**

నాకు యాక్షన్ రోల్ చేయాలని వుంది. అలాగే కామెడీ కూడా చేయడం నాకు చాలా ఇష్టం. అలాగే ఫుల్ లెంత్ పీరియడ్ సినిమా చేయాలని వుంది.

**మీ జర్నీ ఎలా అనిపిస్తుంది ?**

చాలా హ్యాపీగా వున్నాను. నటిగా చాలా మంచి సినిమాలు పాత్రలు చేశాను. అందులో గుర్తు పెట్టుకునే కొన్ని పాత్రలు వుండటం ఆనందాన్ని ఇస్తుంది.

**పెళ్లి చూపులు2 ఎప్పుడు ?**

నాకు కూడా దాని కోసం ఎదురుచూస్తున్నాను. ప్లాన్ చేస్తే చాలా బావుటుంది.

**కొత్త ప్రాజెక్ట్స్ గురించి ?**

తెలుగులో ఓ మల్టీ స్టారర్ సైన్ చేశాను. అలాగే ఓ వెబ్ సిరిస్ చేశాను. అది హాట్‌స్టార్‌లో రిలీజ్ కానుంది.





# ఆది పినిశెట్టి శబ్దం

## థ్రిల్లింగ్ స్పైన్-చిల్లింగ్ ట్రైలర్ రిలీజ్

**'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7G ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.**

మేకర్స్ 'శబ్దం' ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. 'వెయ్యి గబ్బిలాలు చెవిలో అరుస్తున్నట్లు వుంటుంది డాక్టర్' అనే వాయిస్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం థ్రిల్లింగ్ స్పైన్-చిల్లింగ్ ఎలిమెంట్స్ తో కట్టిపడేసింది. ట్రైలర్ ఆడియో హాలోజినేషన్ కాన్సెప్ట్‌తో ఆడియన్స్‌కి సరికొత్త అనుభూతిని ఇచ్చింది. మేకర్స్ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌ని చాలా డిఫరెంట్ ప్రజెంట్ చేశారు. ట్రైలర్ సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్‌ని ఇచ్చింది.

ఆది పినిశెట్టి పారానార్మల్ ఇన్వెస్టి గేటర్ క్యారెక్టర్‌లో తన ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు. లక్ష్మీ మీనన్ క్యారెక్టర్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. అరుణ్ బత్మనాభన్ అందించిన విజువల్స్ సినిమాలో లీనమయ్యేలా చేశాయి. ఎస్ థమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సస్పెన్స్‌ని మరింతగా పెంచుతుంది. జాతీయ అవార్డు గ్రహీత సాబు జోసెఫ్ ఎడిటింగ్ షార్ప్‌గా వుంది. మనోజ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. 'శబ్దం' ఫిబ్రవరి 28న ఆంధ్రాలో ఎన్ సినిమాస్, నైజాంలో మైత్రి డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల కానుంది. టెర్రిఫిక్ ప్రిమైజ్, అద్భుతమైన పెర్ఫార్మెన్స్, హంటింగ్ ట్రైలర్ తో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి.

నటీనటులు: ఆది పినిశెట్టి, సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్, రెడిన్ కింగ్స్లీ, ఎం.ఎస్. భాస్కర్, రాజీవ్ మీనన్



# ‘మజాకా’ రావులమ్మ సాంగ్ షూటింగ్‌ని లైవ్ ద్వారా ఆడియన్స్ చూపించడం ఫస్ట్ ఎవర్ ఎక్స్ పీరియన్స్

## ఫస్ట్ ఎవర్ లైవ్ షూటింగ్ ప్రెస్ మీట్‌లో హీరో సందీప్ కిషన్

**పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా ‘మజాకా’కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్ , సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ క్రియేటివ్ ప్రమోషన్స్ తో ఆడియన్స్ ని అలరించారు. షూటింగ్ ని లైవ్ ద్వారా ప్రేక్షకులకు చూపించారు. షూటింగ్ ని లైవ్ లో ఇవ్వడం ఇదే తొలిసారి. లైవ్ షూటింగ్ ద్వారా సినీ ప్రేక్షకులు సరికొత్త అనుభూతిని అందించారు మజాకా మేకర్స్.**



**ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఇంతదూరం వచ్చిన మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు. మేము క్రియేటివ్‌గా ప్రమోషన్స్ చేయాలని భావించాం. కానీ ఇంత ఎండలో చాలాదూరం ప్రయాణం చేసి ఇక్కడకి వచ్చి మాకు సపోర్ట్ చేసినందుకు చాలా థాంక్ యూ. ఇది ఫస్ట్ ఎవర్ లైవ్ షూట్ ప్రెస్‌మీట్ అని చెబుతుంటే నాకు చాలా సర్‌ప్రైజ్‌గా అనిపించింది. చాలా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇది. వన్ మంత్ గా డే అండ్ నైట్ షూటింగ్ చేస్తున్నాం. ఫెబ్రవరి 26న పెద్ద హిట్ కొడుతున్నామనే నమ్మకం వుంది. మీ అందరి సపోర్ట్ కావాలి’అన్నారు.



**హీరోయిన్ రీతువర్మ మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. ఇంతదూరం ప్రయాణం చేసిన వచ్చిన మీడియాకి థాంక్ యూ. ఈ సినిమా కోసం చాలా హార్డ్‌వర్క్ చేశాం. మా డైరెక్టర్, ప్రొడ్యూసర్, రైటర్, టీం అంతా చాలా సపోర్ట్ చేశారు. సందీప్ లక్లీ కో స్టార్. సాంగ్స్‌ని ఆడియన్స్ థియేటర్స్‌లో చాలాఎంజాయ్ చేస్తారు. మజాకాని థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయాలని కోరుతున్నాను అన్నారు

**దర్శకుడు త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ..** మజాకాలో ఇది సెకండ్ మాస్ సాంగ్. మూడు రోజుల క్రితం భారీ సెట్‌లో ఓ సాంగ్ చిత్రీకరించాం. సందీప్ కిషన్, రీతూ వర్మ ఇరగదీశారు. దాదాపు డెబ్బైమంది డ్యాన్సర్స్‌తో భారీ సెట్స్‌లో శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో సాంగ్ అద్భుతంగా షూట్ చేశాం. ఇప్పుడు కంప్లీట్ అవుట్‌డోర్‌లో చేస్తున్న రావులమ్మ ఇంకో మాస్‌సాంగ్. ఫుల్ ఫోక్‌సాంగ్. థియేటర్స్‌లో దద్దరిల్లిపోతుంది. ఈసారి మళ్ళీ సీట్లు లేస్తాయి. ఇది ఫిక్స్. సినిమా రీరికార్డింగ్ చూసేశాను. ఎక్స్‌లెంట్‌గా వుంది. సందీప్ కిషన్ ఫ్యాన్స్ రెడీ అయిపోండి. మామూలుగా వుండదు ‘అన్నారు.

**నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ..** ఇది ఫస్ట్ టైం ఎవర్ లైవ్ షూట్. సినిమా కోసం అందరూ కష్టపడ్డారు. గత 25 రోజులుగా డే అండ్ నైట్ కష్టపడ్డారు. ఎంతో ఉత్సాహంతో మమ్మల్ని సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియాకి ధన్యవాదాలు. మా సినిమాకి మీ సపోర్ట్ చాలా అవసరం. మా ప్రివియస్ మూవీకి చాలా సపోర్ట్ చేశారు. అన్ని ఎలిమెంట్స్ అద్భుతంగా కుదిరిన సినిమా మజాకా. ఈసారి మళ్ళీ బ్లాక్ బస్టర్ కొడుతున్నాం’అన్నారు.

**నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ..** మీడియాకి థాంక్ యూ. న్యూ ఇయర్ నుంచి సంక్రాంతి దాక సినిమా కోసం టీం అంతా నాన్‌స్టాప్‌గా కష్టపడ్డారు. చాలా మంచిసినిమా తీశాం. మా టీం అందరికీ థాంక్ యూ’ అన్నారు.

**రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ మాట్లాడుతూ..** ఇంత ఎండలో జర్నీ చేసి కెమరాలతో కొండక్కి ఇక్కడి వరకూ వచ్చి లైవ్ ఇస్తున్న మీడియా స్పెషల్ థాంక్స్. చివరి రోజు లైవ్ ఇచ్చాం. మజాకా శివరాత్రికి వస్తుంది. ఈ శివరాత్రి మజాకాతో సెలబ్రేట్ చేసుకుంటారని నమ్ముతున్నాను’అన్నారు.

# ‘పగిలి’ సాంగ్ రిలీజ్

పీపుల్స్ స్టార్ సందీప్‌కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ ‘మజాకా’ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ మూవీ టీజర్, సాంగ్స్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ‘మజాకా’ సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ సినిమాకి యూ /ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైన్మెంట్ వుంది, హెల్తీ కామెడీ, ఎంటర్టైన్మెంట్ చాలా బావుందని సెన్సార్ సభ్యులు మూవీ టీమ్‌కి వారి రెస్పాన్స్‌ని తెలియజేశారు. ఈ సినిమా నుంచి ‘పగిలి’ సాంగ్‌ని రిలీజ్ చేశారు. లియోన్ జేమ్స్ ఈ పాటని మాస్ డ్యాన్స్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. మహాలింగం, సాహితీ చాగంటి, ప్రభ పవర్‌ఫుల్ వోకల్స్ పాడిన ఈ సాంగ్‌కు కాసర్ల శ్యామ్, ప్రసన్నకుమార్ బెజవాడ అందించిన లిరిక్స్ మాస్‌ని మరింత ఎలివేట్ చేశాయి. ఈ సాంగ్‌లో సందీప్‌కిషన్ ఎనర్జిటిక్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ అదిరిపోయాయి.



# నాని ప్రెజెంట్స్ ‘కోర్ట్’ నుంచి ఫస్ట్ సింగిల్ ‘ప్రేమలో’



**నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పించిన ‘కోర్ట్’ - స్టేట్ వర్సెస్ ఎ నోబడీ’ నుంచి విడుదలైన ఫస్ట్ సింగిల్ ‘ప్రేమలో’ ఫస్ట్ లవ్ ఫీలింగ్స్ ని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. రామ్ జగదీష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో ప్రియదర్శి నటించారు. విజయ్ బుల్గానిన్ హార్ట్ ఫుల్ మ్యూజిక్ అందించారు.**

వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ‘ప్రేమలో’ పాట హర్ష్ రోషన్, శ్రీదేవిల సున్నితమైన ప్రేమకథను వివరించే రొమాంటిక్ మెలోడీ. మంత్రముగ్ధులను చేసే సంగీతంతో తడిసిన ఈ ట్రాక్, క్లాసికల్ నోట్స్‌ను చక్కగా బ్లెండ్ చేసింది.

కథానాయకుడు ఒక లోతైన భావోద్వేగాన్ని వ్యక్తపరుస్తాడు – మీరు ప్రేమించే అమ్మాయిని సముద్రాన్ని కలిసి చూసినప్పుడు, ఆ అనుభూతి మరే ఇతర అనుభూతికి భిన్నంగా ఉంటుంది. ఈ క్షణం మొత్తం పాటకు టోన్ ని సెట్ చేస్తుంది. పూర్ణాచారి రాసిన ఈ సాహిత్యం శాస్త్రీయ, ఆధునిక అంశాలను సజావుగా మిళితం చేస్తుంది, పియానో, గిటార్ సంపూర్ణంగా కలిసిపోయాయి.

అనురాగ్ కులకర్ణి, సమీరా భరద్వాజ్ వారి ఎట్రాక్టివ్ వోకల్స్ తో పాటకు ప్రాణం పోశారు. హర్ష్ రోషన్ శ్రీదేవి ఇద్దరూ అద్భుతమైన ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీని పంచుకున్నారు, ఈ ట్రాక్ ఖచ్చితంగా మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో నిలిచే హిట్‌గా నిలిచింది. శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విశిక, వడ్లమణి శ్రీనివాస్ ఇతర ప్రముఖ తారాగణం.

ఈ చిత్రానికి దినేష్ పురుషోత్తమన్ తన అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించారు. విఠల్ కోసనం ఆర్ట్ డైరెక్టర్, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్‌ను నిర్వహిస్తున్నా రు. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను కార్తికేయ శ్రీనివాస్, వంశీధర్ సిరిగిరి రాశారు.

ఈ చిత్రం మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా విడుదల కానుంది.


AK ENTERTAINMENTS
HASYA MOVIES
ZEE STUDIOS
U/A
ఈ శివరాత్రికి
Feb 26th
in theatres
ZEE STUDIOS PRESENTS
'PEOPLE'S STAR'
SUNDEEP KISHN
IN
మజాకా
SK 30
A THRINADHA RAO NAKKINA MASS ENTERTAINER
RAZESH DANDA
BALAJI GUTTA PRASANNA KUMAR BEZAWADA
LEON JAMES NIZAR SHAFI CHOTA K.PRASAD BRAHMA KADALI PRUTHVI
SAI KRISHNA KIRAN POPURI VAMSI SEKHAR B2H GRAVITY VFX
PRODUCED BY RAZESH DANDA & UMESH KR BANSAL
ZEE తెలుగు ZEE సినిమాలు
ZEE MUSIC CO.

# జాట్ డబ్బింగ్ ప్రారంభం



బాలీవుడ్ లెజెండ్ సన్నీడియోల్, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని మోస్ట్ ఎవైటెడ్ మూవీ "జాట్" విడుదలకు సిద్ధమవుతోంది. ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్లపై డైనమిక్ ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 10, 2025న థియేటర్లలో విడుదల కానుంది.

తాజాగా ఈ సినిమా డబ్బింగ్‌ని ప్రారంభించారు మేకర్స్. ఇప్పటికే జాట్ టీజర్ అందరినీ ఆకట్టుకొని సినిమా మోస్ట్ బ్లాస్ట్ యాక్షన్ డ్రామాగా వుండబోతోందని హామీ ఇచ్చింది ఈ చిత్రంలో రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కాసాండ్రా కీలక పాత్రలు పోహిస్తున్నారు.

"జాట్" చిత్రానికి సంగీతం థమన్ ఎస్, రిషి పంజాబీ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు. అనల్ అరసు, రామ్ లక్ష్మణ్, వెంకట్ కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయని హామీ ఇస్తున్నాయి. ఆడియన్స్ అడ్రినలిన్ రష్‌తో కూడిన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే 'జాట్' కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


# తమన్నా ఓదెల 2 టీజర్ కాశీ మహా కుంభమేళాలో లాంచ్

**తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2', ఇది 2021లో హిట్ అయిన ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్స్ పై నిర్మాత డి మధు నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నాగ సాధు పాత్రలో తమన్నా పెరోషియస్, స్టన్నింగ్ పోస్టర్స్ క్యురియాసిటీని పెంచాయి.**

ఓదెల2 మేకర్స్ ఎక్సయిటింగ్ అప్డేట్‌తో వచ్చారు. ఈ సినిమా టీజర్ ఫిబ్రవరి 22న కాశీ మహా కుంభమేళాలో లాంచ్ చేయనున్నారు. కాశీ మహా కుంభమేళాలో లాంచ్ కానున్న మొట్టమొదటి టీజర్ 'ఓదెల 2' కావడం విశేషం. ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో కుంభమేళా బ్యాక్ డ్రాప్‌లో నాగసాధుగా కనిపించిన తమన్నా లుక్ డివైన్ వైబ్‌తో పవర్‌ఫుల్‌గా వుంది.

ఈ చిత్రం కోసం ప్రేక్షకులను అలరించే బ్రెత్ టేకింగ్ స్టంట్స్‌ని పెర్ఫామ్ చేయడానికి తమన్నా భాటియా ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఓదెల 2 భారీ బడ్జెట్, హై క్యాలిటీ ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని ఇవ్వబోతోంది.

ఎంగేజింగ్ కథనాలతో థ్రిల్లింగ్ యాక్షన్‌ను బ్లెండ్ చేయడంలో పాపులరైన సంపత్‌నంది ఈ చిత్రాన్ని సూపర్ విజన్ చేస్తున్నారు. ఒదెల 2కి కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రముఖ డీవోపీ సౌందర్‌రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తారు. ఆర్ట్ డైరెక్షన్ రాజీవ్ నాయర్. డైనమిక్ టెక్నికల్ టీమ్‌తో ఓదెల2 ఒక మరపురాని సినీ ప్రయాణంగా రూపొందుతోంది.



# రామం రాఘవం బలమైన కథ అనిపించింది

**- నటుడు సముద్రఖని**

**స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్ పై ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వి పొలవరపు నిర్మాణంలో తెరకెక్కుతున్న ద్విభాష చిత్రానికి "రామం రాఘవం" నటుడు ధనరాజ్ మొదటిసారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రముఖ నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఫిబ్రవరి 21న ఈ చిత్రం గ్రాండ్ రిలీజ్ కి రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.**

**చిత్ర సమర్పకుడు ఆరిపాక ప్రభాకర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ..** ఈ చిత్రానికి కావలసిన వనరులన్నీ తమకి ప్రకృతే ప్రసాదించింది అని అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఈ చిత్రాన్ని పూర్తి చేసి ఒక మంచి కథతో ఆడియన్స్ ముందుకు వస్తున్నాము అని ఆయన తెలిపారు.

**ఈ చిత్ర దర్శకుడు, నటుడు ధనరాజ్ మాట్లాడుతూ..** అరిపాక ప్రభాకర్‌గారు లేకపోతే ఈ చిత్రం లేదు. ఈ చిత్ర కథ ప్రేక్షకులని ఏడిపించేలా ఉంటుంది అని అందరూ అంటున్నారు. కావాలని ఏడిపించడానికి ఈ చిత్రం చేయలేదు. కాకపోతే ప్రతి సన్నివేశం ప్రతి కుటుంబంలో ఏదో ఒక సందర్భంలో జరిగే ఉంటుంది. సముద్రఖని లాంటి గొప్ప నటుడు కమెడియన్ ధనరాజ్‌కి ఫాదర్‌గా నటించడం ఏంటి అని చాలామంది కామెంట్స్ చేశారు. సముద్రఖనిగారికి నాకు ఫాదర్‌గా నటించడంలో ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ మిగిలిన వాళ్లు ఎందుకు ఇబ్బంది పడుతున్నారో అర్థంకావడం లేదు అని ధనరాజ్ తెలిపారు. సినిమా రిలీజ్ అవుతున్న ఫిబ్రవరి 21న మా రెండేళ్ల కష్టాన్ని ప్రేక్షకులు తొలగించాలని కోరుకుంటున్నట్లు ధనరాజ్ తెలిపారు.



**నటుడు సముద్రఖని మాట్లాడుతూ..** ఈ చిత్ర కథని నేను 3, 4 గంటలు విని ఒకే చెప్పేయలేదు. ఈ కథ జెన్యూన్ అని నమ్మిన తర్వాత ఒప్పుకున్నా. జెండాపై కపిరాజు షూటింగ్‌లో తాను తొలిసారి ధనరాజ్‌ని చూసినట్లు సముద్రఖని తెలిపారు. ధనరాజ్ ఈ చిత్ర కథని రెండు లైన్స్‌లో చెప్పినప్పుడే బలమైన కథ అనిపించింది అని సముద్రఖని అన్నారు.

**ఈ చిత్ర నిర్మాత పృథ్వీ పోలవరపు మాట్లాడుతూ..** 'ఈ చిత్రం ప్రారంభం కావడానికి కారణం ఆరిపాక ప్రభాకర్ గారు. ఈ చిత్రం కథ విన్న రోజు నుంచి ప్రసాద్ ల్యాబ్స్ లో ప్రీవ్యూ చూసే వరకు నాకు ఈ మూవీ ఒక అద్భుతమైన ఎమోషనల్ జర్నీ. రామం రాఘవం చిత్రం రిలీజ్ తర్వాత ధనరాజ్ పోస్టర్ పై బిజినెస్ జరిగే రోజు వస్తుంది. ధనరాజ్ ఫోటో పోస్టర్ పై కావాలి అని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఆ స్థాయికి ఆయన చేరుకుంటారు' అని అన్నారు.


**ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి అతిథిగా వచ్చిన సుడిగాలి సుధీర్ మాట్లాడుతూ..** 'నేను మాట్లాడాలనుకున్న విషయాలు అందరూ చెప్పేశారు. కానీ ధనరాజ్ అన్న గురించి నేను మాట్లాడాలి. ఆయన నా సీనియర్‌గా జర్నీ ప్రారంభం అయింది. ఆన్ స్క్రీన్ మాత్రమే కాదు ఆఫ్ స్క్రీన్‌లో కూడా ప్రతి ఒక్కరిని ఎంకరేజ్‌చేసే వ్యక్తిత్వం ఆయనది. ట్యాలెంట్ ఉన్న వారికీ ఏదో విధంగా ఛాన్స్ రావాలి అని సహాయం చేస్తారు. సముద్రఖని లాంటి గొప్ప నటుడు, దర్శకుడు ఈ చిత్రానికి ఒప్పుకున్నారు అంటేనే రామం రాఘవం ఎంత మంచి చిత్రమో అర్థం అర్థమైపోతుంది' అని అన్నారు.

**కమెడియన్ పృథ్వీ మాట్లాడుతూ..** సముద్రఖని గారు ప్రస్తుతం ఎస్వీ రంగారావు లేని లోటు తీరుస్తున్నారు. ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో, అద్భుతమైన వ్యక్తుల మధ్య ఈ చిత్ర షూటింగ్ జరిగింది. సముద్రఖని, ధనరాజ్‌ని చూస్తుంటే నిజంగా తండ్రి కొడుకులని చూసినట్లే ఉంది అని అన్నారు.

**దర్శకుడు విజయ్ కనకమేడల మాట్లాడుతూ..** ఇండస్ట్రీలో నాకు ఫస్ట్ ఫ్రెండ్ ధనరాజ్. బలగంతో వేణు డైరెక్టర్ అయ్యాడు. రామం రాఘవంతో నువ్వు డైరెక్టర్ అయ్యావు. కమెడియన్లు సీరియస్ సినిమాలు చేస్తున్నారు. మరి కామెడీ చిత్రాలు ఎవరు చేస్తారు అంటూ చమత్కరించారు. నేషనల్ అవార్డు గెలుచుకున్న సముద్రఖని గారు ఈ చిత్రం చేశారంటే కథ చాలా గొప్పది అని తెలిపారు.

**నటుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..** పరుగు మూవీ షూటింగ్ అప్పటి నుంచి ధనరాజ్‌ని చూస్తున్నా. ఎప్పటికైనా దర్శకుడు అవుతాడు అనిపించింది. ధనరాజ్ ఎన్నో కష్టాలు పడుతూ చివరికి డైరెక్టర్ అయ్యాడు. ఈ చిత్రంలో ఒక డైలాగ్ ఉంది.. రామం అన్నా రాఘవం అన్నా ఒక్కటే అని.. నా దృష్టిలో కూడా సముద్రఖని గారు, ధనరాజ్ ఇద్దరూ ఒక్కరే అని తెలిపారు.


ప్రభాకర్ ఆరిపాక
సమర్పించు
SLATE PENCIL stories
AN (UN..) USUAL STORY OF A FATHER..
SAMUTHIRAKANI & DHANRAJ
IN
రామం రాఘవం
DA
DEEPA ARTS
IN CINEMAS
FEB
21ST
పృథ్వీ పోలవరపు ధన్ రాజ్ కొరనాని
అరుణ్ చిలువేరు దుర్గాప్రసాద్ కొల్లి మార్తాండ్ కె. వెంకటేష్ రామజోగయ్య శాస్త్రి శివ ప్రసాద్ యానాల
డౌలూరి నారాయణ మహిపాల్‌రెడ్డి నటరాజ్ జిత్తు మల్లేష్ రమణ గోవింద్ శ్రీధర్
CROSSCLICKS
mango music
U/A




# 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన తండేల్

**యువ సామ్రాట్ నాగ చైతన్య లేటెస్ట్ సెన్సేషన్ 'తండేల్' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సాధించింది. 100 కోట్ల క్లబ్‌లోకి ఎంటరైన అతని మొదటి చిత్రంగా నిలిచింది. చందూ మొండేటి దర్శకత్వం వహించి, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన 'తండేల్' నాగ చైతన్యకు బిగ్గెస్ట్ హిట్.**

ఫిబ్రవరిలో ఆఫ్-సీజన్ విడుదలైనప్పటికీ, ఆదివారాలు తప్ప, పెద్ద సెలవులు లేనప్పటికీ, ఈ చిత్రం ఫుట్ ఫాల్స్ అద్భుతంగా వున్నాయి. అలాగే ఈ చిత్రం ఎఐ వెర్షన్ విడుదలైన మొదటి రోజే లీక్ అయినప్పుడు పైరసీ ఆందోళనలు పెద్ద ఎత్తున తలెత్తాయి. అయితే అలాంటి అవాంతరాలని కూడా దాటుకొని వందకోట్ల క్లబ్‌లో చేరడం మామూలు విషయం కాదు. తండేల్ ఇప్పుడు బిగ్ మైల్ స్టోన్‌ని దాటింది, సెకండ్ వీక్ ముగియకముందే, ఓవర్సీస్ ఎర్నింగ్‌లో వి1 మిలియన్ దాటింది. ప్రపంచవ్యాప్తంగా 100 కోట్లకు పైగా వసూలు సాధించింది.

ఈ చిత్రం డొమస్టిక్ మార్కెట్లో అద్భుతంగా రాణించడమే కాకుండా, తెలుగు రాష్ట్రాల్లోని డిస్ట్రిబ్యూటర్స్‌కు లాభదాయకమైన వెంచర్ అయ్యింది. ఇప్పటికే బ్రేక్‌ఈవెన్ అయి లాభాలు తెచ్చిపెట్టింది.

నాగ చైతన్య ఈ ప్రాజెక్ట్ కోసం అహర్నిశలు కష్టపడ్డారు, పాత్ర కోసం కంప్లీట్‌గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. తండేల్ విజయం అక్కినేని అభిమానులకు గొప్ప ఆనందాన్ని తెచ్చిపెట్టింది, తమ అభిమాన హీరో ఈ అద్భుతమైన విజయాన్ని సాధించడం చూసి వారు సంతోషిస్తున్నారు.

నిర్మాత బన్నీవాసు ఈ సినిమా వందకోట్ల క్లబ్‌లో చేరుందని ముందే నమ్మకంగా చెప్పారు. చెప్పినట్లే సినిమా వందకోట్ల క్లబ్‌లో చేరింది. మూవీ ప్రజెంటర్ అల్లు అరవింద్ మొదటి నుంచి ఈ సినిమా బిగ్గెస్ట్ హిట్ అవుతుందని చెప్పారు. ఆ మాటని ఆడియన్స్ కూడా ప్రూవ్ చేశారు. గీతా ఆర్ట్స్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది తండేల్.

ఆదివారం అదిరిపోయే బుకింగ్స్‌తో బుక్‌మైషోలో ట్రెండింగ్‌లో వుంది తండేల్.

# తండేల్ ఘన విజయం గొప్ప గౌరవాన్ని తీసుకొచ్చింది

**యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి మ్యూజికల్ బ్లాక్ బస్టర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ అంచనాలతో ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై ఈ చిత్రం అన్ని చోట్ల దుల్లగొట్టే రెస్పాన్స్‌తో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని సొంతం చేసుకుంది. ప్రేక్షకులు, అభిమానులు, విమర్శకులు సినిమాపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన 'తండేల్' హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు చందూ మొండేటి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలల్ని పంచుకున్నారు.**



**మీ డైరెక్షన్‌లో నాగచైతన్య గారి ఫస్ట్ వందకోట్ల సినిమా ఇవ్వడం ఎలా అనిపిస్తుంది ?**

**ఇది గీతా ఆర్ట్స్. అరవింద్ గారు, వాసు గారు, చైతు గారు, దేవిశ్రీ .. ఇలా అంతా కలసి చేసిన కొలాబరేట్ ఎఫర్ట్. నా అక్షర రూపానికి వారంతా విజువల్ ని ఇచ్చారు. చైతు గారికి నేను అంటే చాలా ఇష్టం. మా మధ్య చాలా మంచి స్నేహం వుంది.**

**ఈ సినిమా కథ అల్లు అర్జున్ గారి సిగ్నేచర్ కోసం మొదలైయిందని విన్నాం ?**

పాక్ జైలులో ఒక సెంట్రి అల్లు అర్జున్ గారి ఫ్యాన్. వాళ్ళు మన తెలుగు సినిమాలు గట్టిగా చూస్తారు. 22 మంది మత్స్యకారులు ఈ ఇన్సిడెంట్ గురించి చెప్పారు.

**ఇది బయోపిక్ అనుకోవచ్చా ?**

లేదండీ. వాస్తవిక సంఘటనలతో కూడు కున్న కాల్పనిక ప్రేమకథ. ఇందులో ఇన్సిడెంట్ వాస్తవం. మత్స్యలేశ్యం నుంచి గుజరాత్ వెళ్ళడం అక్కడ నుంచి పాక్ సరిహద్దుల్లో దొరకడం, వారి కోసం పోరాటం.. ఇదంతా వాస్తవం. దానికి ఒక అందమైన ప్రేమకథ అల్లాం. అందుకే రియల్ పేర్లు పెట్టలేదు.

మొదట ఈ కథ విన్నప్పుడు పాక్ నేపధ్యంలో చేద్దామని అనుకున్నాను. కానీ అలోచించగా చూస్తే ఇందులో బ్యూటీఫుల్ ఎమోషన్ వుంది. ఈ ప్రేమకథలో ఎడబాటు, విరహం చాలా ప్రత్యేకం. ఇద్దరు ప్రేమికులు ఒక విషయాన్ని కమ్యునికేట్ చేయాలంటే నెల రోజులు ఆగాలి. ఈ పాయింట్ నాకు చాలా ఎక్సయిటింగ్‌గా అనిపించింది. అందుకే మెదట నుంచి ఈ సినిమా మేము ఎమోషనల్ లవ్ స్టోరీ అనే ప్రమోట్ చేశాం. ఇది ప్యూర్ లవ్ స్టోరీ.

**పాక్ జైలు ఎపిసోడ్స్ ట్రిమ్ చేశారా ?**

ఈ సినిమాఎంతసేపు చెబితే ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుందనే అంశంపై మా టీం అంతా చాలా క్లారిటీగా వున్నాం. కొంతమంది ఆడియన్స్ పాక్ ఎపిసోడ్ ఇంకా వుంటే బావున్ననే ఫీలింగ్ ని ఎక్స్‌ప్రెస్ చేశారు. ప్రతి ఎలిమెంట్‌కి ఆడియన్స్ చాలా కనెక్ట్ అయ్యారు.

**తండేల్‌లో చైతుగారి ఎమోషనల్ సీన్స్ చేసేటప్పుడు మీ ప్రిపరేషన్ ఎలా వుండేది ?**

ఇందులో ప్రతి షాట్ నా బ్రెయిన్‌లో వుంది. ప్రతిది ఓ కొలమానంలోనే చేశాను. పెళ్లి కార్డ్ సీన్‌లో కేవలం అతనికి మాత్రమే తెలిసేలా కళ్ళని చూపించాం. అక్కడ నుంచి ప్రతి షాట్ డిజైన్ చేశాం. ఆ సీన్‌కి థియేటర్ మొత్తం ఊగిపోయింది.

**చైతు గారితో తెనాలి రామకృష్ణుడు బయోపిక్ ఎనౌన్స్ చేశారు కదా.. ఏఎన్ఆర్ క్యారెక్టర్ కి చైతు సరిపోతారని ఎప్పుడు అనిపించింది ?**

**చైతుగారు చాలా సిన్సియర్. ఆయన సినియర్‌గా ఎఫర్ట్ పెట్టారు కాబట్టే తండేల్ సక్సెస్‌కి మించినన ప్రశంసలు ఆయన నటనకి వస్తున్నాయి. తెనాలి రామకృష్ణుడు క్యారెక్టర్ లో కూడా ఆయన అద్భుతంగా ట్రాన్స్ ఫర్మేషన్ అవ్వగలరు. అలాంటి సినిమా ఆయన చేయాలని దర్శకుడిగా స్నేహితుడిగా నా కోరిక.**

**పాక్ ఎపిసోడ్స్‌కి సెన్సార్ సమస్యలు వచ్చాయా?**

చాలా వచ్చాయి. గ్లింప్స్‌లో జెండా చూపించడానికే ఒప్పుకోలేదు. డైలాగ్స్, మ్యుట్స్, విజువల్ కట్స్ చాలా వున్నాయి. ముఫ్పై శాతం ఎమోషన్ సెన్సార్ కారణంగా తగ్గింది. అయితే అది వారి డ్యూటీ. మా వరకు మా బెస్ట్ ఇచ్చాం.

**అమరన్ తర్వాత సాయి పల్లవి పాత్రలో ఏమైనా మార్పులు చేశారా ?**

లేదండీ, అప్పటికే షూటింగ్ అయి పొయింది. అయితే అమరన్‌లో సాయి పల్లవిని చూసిన తర్వాత నాకు ఇంకా ధైర్యం వచ్చింది.

**నాగార్జున గారు ఈ సక్సెస్‌ని చాలా ఎంజాయ్ చేయడం ఎలా అనిపించింది ?**

నాగార్జునగారు కెరీర్‌లో ఎన్నో బ్లాక్ బస్టర్స్ చూశారు. ఆయన 'థాంక్ యూ చందు. వి లవ్ యూ' అని చెప్పడం ఆయన గొప్పదనం. అది నాకు గొప్ప ప్రశంస. ఈ సినిమా ఒక గౌరవం తీసుకొస్తుందని ముందు నుంచి నమ్మాం. ప్రేక్షకులు అంతే గౌరవంతో గొప్ప ఘన విజయాన్ని ఇచ్చారు.

**దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ గురించి ?**

ఈ కథని దేవిశ్రీ అర్ధం చేసుకున్నట్లుగా ఎవరూ అర్ధం చేసుకోలేదు. ప్రతి సీన్ మ్యూజిక్ ని ఆయన ముందే ఊహించుకున్నారు. కథలోని ప్రతి ఎమోషన్‌పై ఆయనకి పట్టువుంది. పాటల్ని ప్రేక్షకులు గొప్పగా ఆదరించారు. నేపధ్యం సంగీతంతో ఆద్యంతం కట్టిపడేశారు.

**సినిమా పైరసీ బారిన పడినప్పుడు ఎలా ఫీలయ్యారు ?**

గుండెల్లో గునపంతో పొడిచినట్లనిపించింది. ఆ బాధ మాటల్లో చెప్పలేను. సినిమాని ఒక థియేటర్ ఎక్స్ పీరియన్స్ కోసమే తీస్తాం. అలాంటిది పైరసీ బారిన పడటం చాలా బాధాకరం. మన పిల్లల్ని ఎవరో కిడ్నాప్ చేసి తీసుకెళ్ళిపొయినంత బాధగా ఉటుంది. చాలా పెయిన్ ఫుల్.

**గీతా ఆర్ట్స్ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

పెంటాస్టిక్ ఎక్స్ పీరియన్స్. నెక్స్ట్ ప్రాజెక్ట్ చేసినప్పుడు అరవింద్‌గారు లేకుండా ఎలా వుంటుంది? కథలో ప్రశ్నలు వేసే వారు ఎవరని ఫీలయ్యాను. మా మధ్య మంచి అండర్ స్టాండింగ్ వుంది.

**ఈ సినిమాకి ఇండస్ట్రీ నుంచి ఎలాంటి కాంప్లిమెంట్స్ వచ్చాయి?**

చాలమంది దర్శకులు, హీరోలు కాల్ చేశారు. నాని, రామ్ కాల్ చేసిన డబుల్ బ్లాక్ బస్టర్ .. ఎలా వుంది ఫీలింగ్ అన్నారు. 'ఇది ఒక దర్శకుడి సినిమా' అని రాఘవేంద్రరావు గారు చెప్పడం వెరీ మెమరబుల్.

**నెక్స్ట్ ప్రాజెక్ట్స్ గురించి ?**

కార్తికేయ3 వుటుంది. మధ్యలో ఓ సినిమా వుంది. సూర్య గారితో చర్చలు జరుగుతున్నాయి. అది వర్క్ అవుట్ అవుతుందని ఆశిస్తున్నాను.


BLOCKBUSTER LOVE TSUNAMI
GEETHA ARTS
ALLU ARAVIND
PRESENTS
THE ONE WHO ANCHORS HIS CREW, HIS LOVE AND HIS PEOPLE
Thandel
AND WON'T CARE TO SACRIFICE HIS LIFE
100+ CR
GROSS
WORLDWIDE
CHANDOO MONDETI BUNNY VAS DEVI SRI PRASAD
SHAMDAT ISC NAVIN NOOLI SRINAGENDRA TANGALA BHANU PRATAPA RIYAZ CHOWDARY
SEKHAR VJ SUPREME SUNDAR VENKAT VIKRAM MOR KAVYA SRIRAM
SHILPA TANGUTURU K RAGHUNATH KARTHEEK THEEDA BABU SATYA GAMIDI
VAMSI SHEKAR ANIL & BHANU SAI RAM MAGANTI VISHNU PUTTA
TELUGU - TAMIL - HINDI
U/A
Shreyas Media
ADITYA MUSIC

# బాపు

## ఖచ్చితంగా మంచి సినిమా అవుతుంది




### ప్రీరిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ నాగ్ అశ్విన్

**వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్ లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీ-డ్రామా 'బాపు'. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఫెబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్ డైరెక్టర్స్ నాగ్ అశ్విన్, చందూ మొండేటి, బుచ్చిబాబు సాన, హీరో సత్యదేవ్, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.**

**ప్రీరిలీజ్ ఈవెంట్‌లో విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. బాపు మూవీ టీంకి థాంక్ యూ. బాపు ట్రైలర్ చూశాను. ట్రైలర్ చివర్లో ఓ డోర్ దగ్గర ఫ్యామిలీ అంతా చూస్తూ వుంటుంది. అసలు ఏం చూస్తున్నారనే క్యురియాసిటీ కలిగింది. ట్రైలర్ చాలా బాగా కట్‌చేశారు. ఇది చాలామంచి సినిమా అవుతుందనే నమ్మకం వుంది. సినిమా టాక్ బావుంటే మన తెలుగు ఆడియన్స్ సెకండ్ డే నుంచి హౌస్ ఫుల్ చేస్తారు. ఈ సినిమాకి అన్నీ గుడ్ వైబ్స్ వున్నాయి. మ్యూజిక్, స్టార్ కాస్ట్ అంతా ఇంప్రెసివ్‌గా వుంది. మణి స్క్రీన్ మీద ఇంటెన్స్‌గా ఉంటాడు. బ్రహ్మాజీ గారి గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆయనకి ఎంత నాలెడ్జ్ వుంది అసలు(నవ్వుతూ). టీం అందరికీ ఆల్ ది బెస్ట్'అన్నారు.

**హీరో సత్యదేవ్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఈ సినిమా హిట్ అవుతుందని చెప్పడానికి రెండు మూడు రీజన్స్ వున్నాయి. ముప్పై ఏళ్ళుగా ఎవరికీ కనిపించకుండా దాచుకున్న బ్రహ్మాజీ అన్న తెల్ల జుట్టు ఈ సినిమాలో కనిపించింది(నవ్వుతూ). ఖచ్చితంగా ఈ సినిమా ఆడుతుంది. టీం అందరికీ ఈ సినిమా మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను.

**డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ...** చిన్న సినిమా పెద్ద సినిమా అని వుండదు. మంచి సినిమా ఏదైనా పెద్ద సినిమానే. బాపు ట్రైలర్ చూస్తే చాలా ఎమోషనల్‌గా అనిపించింది' అన్నారు.

**డైరెక్టర్ బుచ్చిబాబు సాన మాట్లాడుతూ...** బాపు సినిమా ట్రైలర్ చూశాను. చాలా బావుంది. ట్రైలర్ డైరెక్టర్ హీరోలా కనిపించారు. దయ గారు చాలా బాగా తీశారు. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. థాంక్ యూ'అన్నారు.

**మ్యూజిక్ డైరెక్టర్ ధ్రువన్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. బాపు అద్భుతమైన కథ. ఈ సినిమాకి మ్యూజిక్ ఇవ్వడానికి నన్ను ఎంచుకున్న డైరెక్టర్ దయకి థాంక్ యూ. లిరిక్ రైటర్స్‌కి థాంక్ యూ. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. సినిమాని చూసి ఆడియన్స్ గొప్ప అనుభూతిని పొందుతారు'అన్నారు.

**మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ మాట్లాడుతూ...** బాపు సినిమాకి పని చేసిన అందరికీ థాంక్ యూ. ధ్రువన్ నాకు ఎప్పటినుంచో తెలుసు. పెద్ద హిట్ కావాలని, అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను.

**నిర్మాత భాను ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..** కిస్మత్ తర్వాత ఇది నా రెండో సినిమా. దయ ఈ కథ చెప్పినపుడు చాలా నచ్చింది. ఇంత అద్భుతమైన సినీ ప్రముఖులతో ఈ వేదిక పంచుకుంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఇదొక గౌరవంగా భావిస్తున్నాను. నాగ్ అశ్విన్ గారి మహానటి చూసి మెస్మరైజ్ అయ్యాను. బ్రహ్మాజీ గారి థాంక్ యూ. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు.

**యాక్టర్ బలగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..** నేను సినీ పరిశ్రమకు కొత్తవాడిని. మల్లేశం నా మొదటి పిక్చర్. బలగంతో ఎంతగానో ఆదరించారు. ఇప్పుడు బాపుతో వస్తున్నాం. మీ అందరి ప్రోత్సాహం కావాలి. ఈ సినిమా పది మందికి చూపించాల్సిందిగా కోరుకుంటున్నాను'అన్నారు.

**యాక్టర్ ధన్య బాలకృష్ణ మాట్లాడుతూ..** బాపు నా కెరీర్ లో మర్చిపోలేని సినిమా. ఫస్ట్ టైం మా బాపు ఫోన్ చేసిన నేను చాలా గర్వంగా వున్నానని చెప్పడం ఆనందాన్ని ఇచ్చింది. దర్శక నిర్మాతలకు థాంక్ యూ. ఆమనీ గారి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. తప్పకుండా మీకు నచ్చుతుందనే నమ్మకం వుంది' అన్నారు.

**యాక్టర్ మణి ఏగుర్ల మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. మా సినిమాకి ఇండస్ట్రీ నుంచి చాలా సపోర్ట్ వచ్చింది. ప్రిమియర్స్ కి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా చూసి నచ్చితే మిగతా వారికి షేర్ చేయండి. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని కోరుకుంటున్నాను.

**లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. నేను సినిమా రంగంలో ఉండటానికి కారణం మా బాపు. సినిమా సక్సెస్ అందరి మొహంలో కనిపిస్తుంది. ఇందులో రేలా అనే పాట రాశాను. నేల తల్లి గురించే గొప్పగా చెప్పే అవకాశం వచ్చింది. బలగం సినిమాలానే ఈ సినిమా కూడా పెద్ద విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను'అన్నారు

**యాక్టర్ రచ్చరవి మాట్లాడుతూ..** బాపు అనేది గొప్ప ఎమోషన్. ఈ సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. గుర్తుండిపోయే పాత్ర ఇది. బ్రహ్మాజీ గారికి చాలా ప్రశంసలు వస్తాయి. ఈ సినిమాలో పని చేసిన అందరికీ మంచి పేరు వస్తుంది. ఇది ప్రతి కుటుంబం సినిమా. గొప్ప సినిమా అవుతుంది' అన్నారు.

**లిరిక్ రైటర్ పూర్ణ చారికి మాట్లాడుతూ..** ఇందులో ఓ పాట రాశాను. మంగ్లీ గారు పాడారు. ధ్రువన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. డైరెక్టర్ దయ కష్టానికి ఈ సినిమా ఫలితాన్ని ఇస్తుంది. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్‌కి వెళ్లి చూసి పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను' అన్నారు.

**ఎడిటర్ అనిల్ మాట్లాడుతూ..** ఫాదర్ ఎప్పుడూ హీరోనే. ఈ సినిమా ఆడియన్స్ టైం, మనీని రెస్పెక్ట్ చేస్తుంది. ఖచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు.

**సినిమాటోగ్రఫర్ వాసు పెండెం మాట్లాడుతూ..** బాపు హానెస్ట్ అండ్ జెన్యూన్ స్టోరీ. దయ నాకు ఐదేళ్ళుగా తెలుసు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. అందరికీ థాంక్ యూ' అన్నారు.

**ప్రొడక్షన్ డిజైనర్ శ్రీపాల్ మాచర్ల మాట్లాడుతూ..** బాపు చాలా స్పెషల్ ఫిల్మ్. అందరూ సెట్‌లో ఫ్రెండ్లీగా వున్నారు. టీం అందరికీ థాంక్ యూ. ఈ సినిమా చేసినందుకు దయకి థాంక్ యూ' అన్నారు. మూవీ టీం అంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.

**యాక్టర్ బ్రహ్మాజీ మాట్లాడుతూ..** మా ముఖ్య అతిధులందరికీ థాంక్ యూ. ఈ సిని మాకి ప్రొడ్యూసర్ గారు నాకు డబ్బులు ఇవ్వలేదు. ఆడియన్స్ టికెట్స్ కొని కలెక్షన్స్ వస్తే అందులో నుంచి ఇస్తానని చెప్పారు. ప్లీజ్ అందరూ థియేటర్స్‌కి వెళ్లి మా రెమ్యునరేషన్ వచ్చేలా చేయండి (నవ్వుతూ). ఇందులో ఓ మంచి పాత్ర చేశాను. ఈ సినిమా క్రెడిట్ మా డైరెక్టర్ గారికి దక్కుతుంది. మా టీం అందరికీ థాంక్ యూ'అన్నారు.

**డైరెక్టర్ దయ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. నాగ్ అశ్విన్ గారికి, చందు గారికి, బుచ్చిబాబు గారికి సత్యదేవ్ గారికి థాంక్ యూ. మా నిర్మాతలకు థాంక్ యూ. నా కథని నమ్మి నిర్మించారు. మా టీం అందరికీ పేరుపేరున థాంక్ యూ. బ్రహ్మాజీ గారి వలనే ఈ సినిమాకి ఇంత బజ్ క్రియేట్ అయ్యింది. ప్రివ్యూస్ కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. మీరంతా సినిమా చూసి పెద్ద హిట్ చేశారని కోరుకుంటున్నాను' అన్నారు.




COMRADE FILM FACTORY
ATHEERA PRODUCTIONS
బాపు
A Father's suicide Story
RAJU DAYA
CH.BHANU PRASAD REDDY RR DHRUVAN VASU PENDEM AALAYAM ANIL
SHYAM KASARLA SRIPAL MACHARLA VAMSHI-SHEKAR VIVAREDDY POSTERS
IN THEATERS FEB 21ST
madhura audio

# మిమో చక్రవర్తి నేనెక్కడున్నా...
## ట్రైలర్ విడుదల చేసిన ఈటల రాజేందర్

**ప్రముఖ బాలీవుడ్ నటుడు, సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి, ఎయిర్ టెల్ ఫేం సశా చెత్రి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'నేనెక్కడున్నా'. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరి 28న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా**



ప్రముఖ ప్రజా నాయకుడు, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా 'నేనెక్కడున్నా' ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్ విడుదల అనంతరం ఈటల రాజేందర్‌గారు మాట్లాడుతూ... "జర్న లిజం విలువలు, మహిళా సాధికారతపై తీసిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలి. దర్శకుడు మాధవ్ కోదాడ, నిర్మాతలు కె.బి.ఆర్, మారుతి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి నా శుభాకాంక్షలు" అని అన్నారు

'నేనెక్కడున్నా' సినిమాలో ఆనంద్ పాత్రలో మిమో చక్రవర్తి, ఝాన్సీగా సశా చెత్రి నటించారు. వాళ్లిద్దరూ జర్నలిస్ట్ రోల్స్ చేశారు. జీతం కోసం కాకుండా జనాల జీవితాల కోసం పాత్రికేయ రంగాన్ని ఎంచుకున్న ఆనంద్, ఝాన్సీ చేసిన కొన్ని స్టింగ్ ఆపరేషన్స్ వల్ల అవినీతిపరుల భాగోతాలు బయట



పడతాయి. ఆ తర్వాత ఏమైంది? ఎన్ని ప్రమాదాలు ఎదుర్కొన్నారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. మురళీ శర్మ, మహేష్ మంజ్రేకర్, ప్రదీప్ రావత్, షాయాజీ షిండే, అభిమన్యు సింగ్, రాహుల్ దేవ్, బ్రహ్మానందం, తనికెళ్ళ భరణి, పోసాని కృష్ణమురళి, సీవీఎల్ నరసింహారావు, రవి కాలే, భానుచందర్, రమణ చల్లపల్లి, మిలింద్ గునాజి, మిహిర, ఉత్తర, అర్చన గౌతం తదితరులు నటించిన ఈ సినిమాకు **డాన్స్:** ప్రేమ్‌రక్షిత్, **లిరిక్స్:** సుద్దాల అశోక్‌తేజ, **సంగీతం:** శేఖర్‌చంద్ర, **ఫోటోగ్రఫీ:** జయపాల్ నిమ్మల, **ఎడిటింగ్:** ఫిల్మీ గ్యాంగ్ స్టర్స్, **బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్:** రాజేష్ S.S, **సమర్పణ:** కె.బి.ఆర్, **నిర్మాత:** మారుతి శ్యాంప్రసాద్‌రెడ్డి, **స్టోరీ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, డైరెక్షన్:** మాధవ్ కోదాడ.



## కేంద్రమంత్రి బండి సంజయ్ విడుదల చేసిన
# తకిట తధిమి తందాన టీజర్



తెలంగాణా రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ చేతుల మీదుగా "ఫస్ట్ లుక్ పోస్టర్" ఆవిష్కారం జరుపుకున్న వినూత్న యూత్ ఫుల్ ఎంటర్టైనర్ "తకిట తధిమి తందాన" చిత్రం తాజాగా భాజపా అగ్రనేత – కేంద్రమంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా టీజర్ విడుదల జరుపుకుంది. యూత్ తోపాటు, ఫ్యామిలీ ఆడియన్స్ ను అమితంగా ఆకట్టుకునేలా టీజర్ ఉందని ప్రశంసించిన బండి సంజయ్... "తకిట తధిమి తందాన" ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

"మర్డర్" ఫేమ్ ఘన ఆదిత్య – కొత్తమ్మాయి ప్రియ జంటగా.. యువ ప్రతిభాశాలి రాజ్ లోహిత్ దర్శకత్వంలో ఎల్లో మ్యాంగో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై.. చందన్ కుమార్ కొప్పుల నిర్మించిన "తకిట తదిమి తందాన" చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని, ఈనెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం సినెటేరియా మీడియా వర్క్స్ ఆధ్వర్యంలో విడుదల కానుంది. ఈ చిత్రానికి పి.ఆర్.ఓ: ధీరజ్–అప్పాజీ, సంగీతం: నరేన్ రెడ్డి, ఎడిటర్: హరి శంకర్, సినిమాటోగ్రఫీ: పి.ఎన్.అంజన్, లిరిక్స్: శ్రేష్ట, కో–రైటర్: దిలీప్ అరుకొండ!

# సినీనటి సి.కృష్ణవేణి కన్నుమూత



**ప్రముఖ తెలుగు సినిమా నటీమణి, నిర్మాత, గాయని, శోభనాచల స్టూడియో (చెన్నై) యజమాని అయిన శ్రీమతి సి.కృష్ణవేణి (జననం 1924) ఫిబ్రవరి 16, 2025న హైదరాబాద్లో 102 సంవత్సరాల వయసులో మరణించారు. తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి వారి కుటుంబానికి తీవ్ర సంతాపం తెలియజేస్తూ శ్రీమతి సి. కృష్ణవేణిగారు, నిర్మాత శ్రీమతి ఎన్.ఆర్. అనురాధ దేవి తల్లి అని. శ్రీమతి సి. కృష్ణవేణి తెలుగు సినిమా చరిత్రలో మిగిలి ఉన్న చివరి దిగ్గజాలలో ఒకరు అని గుర్తు చేసుకున్నారు.**





కృష్ణవేణి "ధృవ విజయం" (1930) చిత్రంలో బాలనటిగా తన కెరీర్ను ప్రారంభించి, కచ దేవయాని (1938)లో హీరోయిన్గా అరంగేట్రం చేసిందని తెలియ జేశారు. ఆమె మీర్జాపురం రాజుగారిని వివా హం చేసుకుని, అతని స్టూడియో "శోభనాచల స్టూడియోస్" పగ్గాలు చేపట్టింది. వారు తీసిన "మనదేశం" (1949) సినిమాలో శ్రీ ఎన్.టి. రామారావుగారిని సినిమా రంగానికి పరిచ యం చేసారు. ఆమె మనదేశం (1949), మల్లిపెల్లి (1939), భీష్మ, బ్రహ్మరత్నం. గొల్లభామ (1947) వంటి ప్రముఖ చిత్రాలలో నటించారు. ఆమె శ్రీ ఎ.ఎన్.ఆర్‌తో కలిసి "కీలుగుర్రం" (1949లో ద్విభాషా చిత్రం) చిత్రంలో నటించారు. దివంగత హీరో రాజ్కు మార్తో కన్నడ చిత్రాలు (భక్త కుంబర) మరియు తమిళ భాషలో కూడా సినిమాలు నిర్మించారు. శ్రీ ఎస్.వి. రంగారావు, శ్రీమతి అంజలి, శ్రీ ఘంటసాల, శ్రీ రమేష్ నాయుడు మరియు గాయని పి.లీల మరియు శ్రీమతి జిక్కి వంటి గొప్ప కళాకారులను వారి కెరీర్లలో ఉన్నత స్థాయికి తీసుకురావడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆమె అమూల్యమైన సేవలకు గాను, శ్రీమతి సి.కృష్ణవేణిని అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డుతో సత్కరించింది. ఆమెను అమెరికా లోని "తానా" సత్కరించింది. హైదరాబాద్‌లో జరిగిన ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో శ్రీ బండారు దత్తాత్రేయ గారు, నారా చంద్రబాబు నాయుడు గారు, కమ్యూనిస్ట్ నాయకులు మరియు ఇతర ప్రముఖులు ఆమెను ఎంతో ఆదరిస్తూ సత్కరిం చారు. విజయవాడలో జరిగిన ఆమె "మనదే శం" చిత్రం వజ్రోత్సవ వేడుకల్లో శ్రీమతి సి. కృష్ణవేణిని గారిని భారత ఉపరాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు మరియు ఏపీ సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు తెలుగు చిత్ర పరిశ్రమకు ఆమె చేసిన అద్భుతమైన సేవలను కొనియాడుతూ సత్కరించారు.

తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి, ముఖ్యంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఒక రత్నాన్ని కోల్పోయిందని ప్రస్తావిస్తూ వారి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ శ్రీమతి సి.కృష్ణవేణి గారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు దేవుడిని ప్రార్థించారు.


YELLOWMANGO
ENTERTAINMENT
Cinetaria
MEDIA WORKS
FEB
27
RELEASE
తకిట తదిమి
తందానా
WRITTEN & DIRECTED BY RAJ LOHITH PRODUCER CHANDAN KUMAR
EDITOR HARI SHANKAR TN CINEMATOGRAPHY P.N ARJUN MUSIC NAREN REDDY DI NITISH MISHRA
PUBLICITY DESIGNS LIKHITH VFX NAVEEN A CO WRITER DILIP ARUKONDA LYRICS BY SHRESTA STILLS SRIKANTH KAMISETTY
ADITYA
MUSIC




# తెలుసు కదా
## లవ్లీ పోస్టర్ రిలీజ్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం న్యూ జనరేషన్ లవ్ స్టోరీ 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకురాలిగా పరిచయం అవుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు, ఈ చిత్రంలో సిద్ధు జొన్నలగడ్డకు జోడీగా రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా, మేకర్స్ ఒక సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. రాశి ఖన్నా సిద్ధు బుగ్గపై ముద్దు పెడుతూ చిరునవ్వులో కనిపిస్తుండగా, శ్రీనిధి శెట్టి అతని ముందు నిలబడి ఉండటం.. ఒక పర్ఫెక్ట్ వాలెంటైన్స్ డే పోస్టర్ ని ప్రజెంట్ చేస్తోంది. ఈ పోస్టర్ చాలా బ్యూటీఫుల్ గా ఉంది. కథలోని ఈ మూడు పాత్రల మధ్య బాండింగ్ గురించి ఆసక్తిని కలిగిస్తుంది.

ఈ చిత్రంలో వైవా హర్ష కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. జ్ఞాన శేఖర్ బాబా సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, థమన్ ఎస్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటింగ్, ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్లా పని చేస్తున్నారు. శీతల్ శర్మ కాస్ట్యూమ్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు. 'తెలుసు కదా' షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది.

# సూపర్‌స్టార్ మహేష్‌బాబు లాంచ్ చేసిన రాబిన్‌హుడ్ నుంచి వేర్ ఎవర్ యు గో సాంగ్



శ్రీహీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్, వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమా 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో నితిన్ సరసన శ్రీలీల కథానాయికగా నటించింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఫస్ట్ సింగిల్ సూపర్ హిట్ అయింది. ఈ చిత్రంలోని సెకండ్ సింగిల్ -వేర్ ఎవర్ యు గో సాంగ్‌ని సూపర్ స్టార్ మహేష్ బాబు లాంచ్ చేశారు. దర్శకుడు వెంకీ కుడుముల ఈ పాట కోసం ఒక యూనిక్ కాన్సెప్ట్‌ను డిజైన్ చేశారు. బ్రాండ్‌ల క్రియేటివ్ మిక్స్, వాటి ఐకానిక్ ట్యాగ్‌లైన్‌ల ద్వారా నితిన్, శ్రీలీల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తాడు. జివి ప్రకాష్‌కుమార్ మెలోడీతో కూడిన ఎక్సయిటింగ్ ట్రాక్‌ను అందించారు. ఆర్కెస్ట్రేషన్ అద్భుతంగా. అర్మాన్ మాలిక్ వోకల్స్ అందాన్ని మరింత పెంచింది. ఈ ప్రేమ పాటను రాయడంలో సవాలును స్వీకరించి, బ్రాండ్‌లను, వాటి ట్యాగ్‌లైన్‌లను చాలా తెలివిగా ప్రజెంట్ చేసిన కృష్ణకాంత్‌కు స్పెషల్ క్రెడిట్ దక్కుతుంది.

నితిన్ పాటకు హై ఎనర్జీ తీసు కొచ్చారు. ఉబెర్-కూల్ అవతార్‌లో రాక్ చేశారు. శ్రీలీల కట్టిపడేసింది. వారి కెమిస్ట్రీ స్టైలిష్ డ్యాన్స్ మూమెంట్స్ తో ఆకట్టుకుంది. విజువల్స్,ఎనర్జిటిక్ సెట్స్ మెస్మరైజ్ చేశాయి. వాలెంటైన్స్ డే కి ఇది పెర్ఫెక్ట్ సాంగ్.

# చంద్రగిరి జల్లికట్టు వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా మంచు మనోజ్



తిరుపతిలోని చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన జల్లికట్టు వేడుకలకు సినీ నటుడు, టాలీవుడ్ రాక్ స్టార్ మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంచు మనోజ్‌కు టిడిపి, జనసేన, ఎన్టీఆర్ అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ పలికారు. అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి గజమాలతో మంచు మనోజ్‌ను ఆహ్వానించారు. టిడిపి, జనసేన, ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో డప్పులతో, బాణసంచాలతో అంగరంగ వైభవంగా మొదలైన ఈ జల్లికట్టు వేడుకలలో పశువులను అందంగా అలంకరిస్తూ ఊరంతా ఊరేగింపుగా జరుపుకుంటారు. ఈ వేడుకలకు హీరో మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరవడంతో.. యూత్ అంతా ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని, గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవడంపై హీరో మంచు మనోజ్ సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ.. "బ్రిటీష్ కాలం నుండి 'జల్లికట్టు' పండుగ జరుగుతూనే ఉంది. సంస్కృతి, సాంప్రదాయాలకు గుర్తుగా చేసుకునే ఈ జల్లికట్టు వేడుకలను గత 20 సంవత్సరాలుగా ఈ చంద్రగిరి నియోజకవర్గంలో నిర్వహించడం చాలా గొప్ప విషయం. తమిళనాడు 'జల్లికట్టు'తో పోల్చుకుంటే ఇక్కడ అంత సివియర్‌గా ఉండదు. ఇక్కడ అంతా సాఫ్ట్‌గా ఉంటుంది. పశువుల పండగగా చాలా భక్తితో జరుపుకుంటాం. పశువులపై హింసాత్మకంగా ప్రవర్తించకుండా, ముందుగా ఆలోచించుకుని ఇక్కడ ఈ వేడుకను జరుపుతుంటారు.



దీనిని ప్రజలంతా ఎంతో ఆనందకరంగా పార్టీలకు, కులాలకు అతీతంగా జరుపుకుంటారు. పోలీస్ వారు లా అండ్ అర్డర్ విషయంలో చాలా కేరింగ్‌గా ఉన్నారు. దీనిలో పాల్గొనే ఉత్సాహవంతులైన యువకులంతా పోలీసు వారికి సహకరిస్తూ, శాంతి భద్రతలను కాపాడుతూ జల్లికట్టులో పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాను." అని అన్నారు. తనకు గ్రాండ్ వెల్‌కమ్ పలికిన టిడిపి, జనసేన, ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు మంచు మనోజ్ ధన్యవాదాలు తెలిపారు.

# చిత్రాంజలి

25 YEARS

Universal talkies

# సంస్కృతి నిలయమ్

Home of Art & Culture

chitranjali2@gmail.com
universaltalkiesyt@gmail.com
sanskrithinilayam@gmail.com

90596 48415

## శివకార్తికేయన్, ఎ.ఆర్.మురుగదాస్,

# మదరాసి టైటిల్ గ్లింప్స్ రిలీజ్



**శివకార్తికేయన్, ఎ.ఆర్. మురుగదాస్ కాంబినేషన్‌లో వస్తున్న హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మదరాసి'. శివకార్తికేయన్ 'అమరన్'తో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను అందించారు. కెరీర్‌లో అత్యున్నత స్థాయిలో ఉన్న దర్శకుడు మురుగదాస్ ఈ సంవత్సరం రెండు మేజర్ ఫిలిమ్స్ అందించబోతున్నారు. శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం విజువల్ వండర్ గా అద్భుత స్థాయిలో రూపొందుతోంది.**

శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా, ఈ ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్టైనర్ నుండి యాక్షన్-ప్యాక్డ్ గ్లింప్స్ తో ఈ చిత్రం టైటిల్ 'మదరాసి'ని రివిల్ చేశారు మేకర్స్. శివకార్తికేయన్ పూర్తిగా పవర్-ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. ఈ గ్లింప్స్ సినిమాలోని ఇతర కీలక పాత్రలను కూడ పరిచయం చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామోన్ హై-క్లాస్ విజువల్స్ ఆకట్టుకున్నాయి, రాక్‌స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ తన ఎలక్ట్రిఫైయింగ్ స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశాడు.

తన ఇంటన్సీవ్ నెరేటివ్ గ్రిప్పింగ్ స్టోరీ టెల్లింగ్ తో ఆకట్టుకునే ఎఆర్ మురుగదాస్ మదరాసితో సరికొత్త ఎక్సయిటింగ్ యాక్షన్-ప్యాక్డ్ కథను చూపించబోతున్నారని గ్లింప్స్ ప్రామిస్ చేస్తోంది. హీరోయిన్ రుక్మిణి వసంత్‌కు ఇది మొదటి బిగ్గెస్ట్ ప్రాజెక్ట్, విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# జాబిలమ్మ నీకు అంతా కోపమా

## సినిమాని అందరూ చూసి సపోర్ట్ చేయండి..

### ప్రెస్ మీట్‌లో జాన్వీ నారంగ్

పా పాండి, రాయన్ వంటి బ్లాక్ బస్టర్‌ల తరువాత ధనుష్ 'జాబిలమ్మ నీకు అంతా కోపమా' అంటూ దర్శకుడిగా మరోసారి అందరినీ మెప్పించేందుకు రెడీ అయ్యారు. ధనుష్ హోమ్ బ్యానర్ అయిన వండర్‌బార్ ఫిల్మ్స్, ఆర్‌కె ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న విడుదల చేయనున్నారు. తెలుగులో ఈ మూవీని ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి విడుదల చేస్తోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో..

**జాన్వీ నారంగ్ మాట్లాడుతూ..** 'మేం ఓ కొత్త లవ్‌స్టోరీతో రాబోతోంది. 'జాబిలమ్మ నీకు అంతా కోపమా' ఫిబ్రవరి 21న అందరి ముందుకు రాబోతోంది. ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేసే అవకాశాన్ని ఇచ్చిన ధనుష్ గారికి థాంక్స్. ఈ చిత్రం అందరినీ అలరిస్తుందని నమ్ముతున్నాను' అని అన్నారు. **అనికా సురేంద్రన్ మాట్లాడుతూ..** 'మా చిత్రం ఫిబ్రవరి 21న రాబోతోంది. అందరూ మా సినిమాను చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. **నటి రబియా మాట్లాడుతూ..** 'ఈ చిత్రంతోనే నేను ఇండస్ట్రీలోకి అడుగు పెడుతున్నాను. మేం అందరం కొత్త వాళ్లమే. ఈ సినిమాను ఆదరించండి అన్నారు. **వెంకటేష్ మీనన్ మాట్లాడుతూ..** 'మా సినిమాను అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. **రమ్య రంగనాథన్ మాట్లాడు తూ..** 'నాకు తెలుగు ఎక్కువగా రాదు. ఈ మూవీతోనే నేను తెరకు పరిచయం కాబోతోన్నాను. సినిమాను థియేటర్లో చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.

**దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన AGS ఎంటర్‌టైన్‌మెంట్ వరుసగా హిట్ చిత్రాలను నిర్మిస్తోంది. AGS ఎంటర్‌టైన్‌మెంట్, ప్రదీప్ రంగనాథన్ కాంబోలో బ్లాక్ బస్టర్ 'లవ్ టుడే' చిత్రం వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఈ కాంబోలో 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఓరి దేవుడా సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించారు. ఈ మూవీ ఫిబ్రవరి 21న రాబోతోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు డైరెక్టర్ హరీష్ శంకర్, సాయి రాజేష్, కిషోర్ తిరుమల వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.**

# రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ పెద్ద హిట్ కాబోతోంది

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ హరీష్ శంకర్



**డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ..** 'తెలుగులో ప్రదీప్ రంగనాథన్ అద్భుతంగా మాట్లాడారు. ఒకసారి హీరోని మనం సొంతం చేసుకుంటే.. ఆ హీరో ఏం చేసినా మనకు చాలా నచ్చేస్తుంది. ఇప్పుడు ప్రదీప్ అలాంటి ఇమేజ్‌ను ఇక్కడ సొంతం చేసుకున్నారు. ఇక ప్రదీప్‌ని సినిమా సినిమాకి గ్యాప్ ఇవ్వొద్దని కోరుకుంటున్నాను. అశ్వత్ మారిముత్తు అద్భుతమైన దర్శకుడు. ట్రైలర్ కట్ చూస్తేనే ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందనిపిస్తోంది. తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ ఓ బ్రాండ్. టాలెంట్ హంట్‌లో మైత్రి రవిగారు చాలా ముందుంటారు. తెలుగులో మైత్రి ఎలానో.. తమిళంలో ఏజీఎస్ అలా ఉంటుంది. ఎప్పుడూ కొత్త కంటెంట్, కొత్త వాళ్లని ఎంకరేజ్ చేస్తుంటారు. ఈ సినిమాకు తెలుగు డైలాగ్స్ బాగా రాశారు. ఫిబ్రవరి 21న ఈ చిత్రాన్ని నేను ఫస్ట్ డే ఫస్ట్ షో చూస్తాను. ఈ మూవీని అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు.

**హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ..** 'లవ్ టుడే టైంలో ఇక్కడకు వచ్చినప్పుడు అందరికీ మాట ఇచ్చా. నెక్ట్స్ టైం ఇక్కడకు వచ్చినప్పుడు తెలుగులోనే మాట్లాడతా అని చెప్పా. అందుకే ఇప్పుడు తెలుగులో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నాను. మాటిస్తే చేస్తామా? లేదా? అన్న దానికంటే.. అసలు ప్రయత్నించామా? లేదా? అన్నదే ముఖ్యం. అదే మా డ్రాగన్ చిత్రం. ఓ మామూలు అబ్బాయి.. జీవితంలో ముందుకు వెళ్లాలని చేసే ప్రయత్నమే మా డ్రాగన్. ప్రతీ ఒక్కరం ఏదో ఒకటి సాధించాలని ప్రయత్నిస్తూనే ఉంటారు. అలా ప్రయత్నించే ప్రతీ ఒక్కరి గుండెల్లో మా డ్రాగన్ నిలిచిపోతుంది. నన్ను ఆదరించే తెలుగు ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మనం ఏదైనా సరే ప్రయత్నిస్తూ వెళ్తూ ఉంటే.. ఏదో ఒకరోజు సాధిస్తాం. బేబీ మూవీని చూసిన తరువాత సాయి రాజేష్ గారితో చాలా మాట్లాడాను. నేను ఆ మూవీని చూసి చాలా ఏడ్చాను. మా కోసం వచ్చిన కిషోర్ తిరుమల గారు, హరీష్ శంకర్ గారు, ఎస్ కే ఎన్ గారికి థాంక్స్. మా సినిమాను నిర్మించిన అర్చన మేడంకి థాంక్స్. అశ్వత్, నేను కాలేజ్‌లో ఉండేవాళ్లం. మాది పదేళ్ల పరిచయం. అశ్వత్ లాంటి ఓ ఫ్రెండ్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. మా సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్న మైత్రికి థాంక్స్' అని అన్నారు.

**చిత్ర దర్శకుడు అశ్వత్ మారిముత్తు మాట్లాడుతూ..** 'తెలుగు ఆడియెన్స్ నిన్ను ఎక్కువగా ప్రేమిస్తారు.. నువ్వు తెలుగులో మాట్లాడేందుకు ప్రయత్నించు అని ప్రదీప్‌కు చెప్పాను. ఈరోజు ఆయన ఈవెంట్‌లో అద్భుతంగా మాట్లాడారు. అలాంటి డెడికేషన్ ఉంది కాబట్టే ప్రదీప్ ఈ స్థాయికి వచ్చాడు. నాకు వెన్నంటే ఉండి నన్ను నడిపించింది ఏజీఎస్ బ్యానర్. హరీష్ శంకర్ గారు చేసిన సినిమాలన్నీ నాకు ఇష్టం. ఎస్‌కేఎన్ గారు సినిమాల్ని అద్భుతంగా పబ్లిసిటీ చేస్తారు. మైత్రి బ్యానర్లో పని చేయాలని ప్రతీ ఒక్క టెక్నీషియన్ కోరుకుంటారు. కయాదు చక్కగా నటించారు. అనుపమ అద్భుతమైన నటి. ఆమె తమిళ్, తెలుగులో డబ్బింగ్ చెప్పారు. తెలుగు డైలాగ్స్‌ని కృష్ణ రాశారు. లియోన్ జేమ్స్ మ్యూజిక్ అద్భుతంగా ఉండబోతోంది. మంచి చిత్రాలను తెలుగు ఆడియెన్స్‌ను ఎప్పుడూ ఆదరిస్తుంటారు. డ్రాగన్ కూడా అలాంటి ఓ మంచి సినిమా అవుతుంది. మా మూవీని అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.

**నిర్మాత ఎస్.కె.ఎన్ మాట్లాడుతూ..** 'మా బేబీ సినిమాకు ప్రదీప్‌గారు, అశ్వత్‌గారు చాలా సపోర్ట్ చేశారు. ప్రదీప్ గారి లవ్‌టుడే ట్రైలర్ చూసినప్పుడే నెక్ట్స్ లెవెల్ అని ఫిక్స్ అయ్యాను. అశ్వత్‌గారు చేసిన ఓరి దేవుడా నాకు చాలా ఇష్టం. ఈ మూవీ కూడా పెద్ద హిట్ అవుతుంది.' అని అన్నారు.

**కయాదు లోహార్ మాట్లాడుతూ..** 'మా ఈవెంట్‌కు వచ్చిన హరీష్ శంకర్ గారికి, సాయి రాజేష్ గారికి థాంక్స్. ఇది నాకు ఎంతో ప్రత్యేకమైన సినిమా. ఇదే నా మొదటి తమిళ, తెలుగు సినిమా. అశ్వత్ అద్భుతమైన దర్శకుడు. మూవీని అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.

**నిర్మాత అర్చనా కల్పాతి మాట్లాడుతూ..** 'మా లవ్ టుడే సినిమాను తెలుగు ప్రేక్షకులు పెద్ద హిట్ చేశారు. ప్రదీప్, అశ్వత్ మారిముత్తులను తెలుగు ఆడియెన్స్ ఎక్కువగా ఇష్టపడుతుంటారు. పుష్ప చిత్రాన్ని మాకు ఇచ్చిన మైత్రీ వారికి థాంక్స్. మా డ్రాగన్ సినిమాను అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు.

**మైత్రి నిర్మాత రవి శంకర్ మాట్లాడుతూ..** 'మా ప్రదీప్ చేసిన లవ్ టుడే తెలుగు, తమిళంలో పెద్ద హిట్ అయింది. ఇప్పుడు ప్రదీప్ గారితో మేం సినిమాను చేస్తున్నాం. ఆ డైరెక్టర్ కథ చెప్పడం, అది నచ్చడంతో సినిమా ప్రారంభించేశారు. ఆ డైరెక్టర్ బైకు మీద వస్తున్నాడని తెలిసి ప్రదీప్ గారు కారు గిఫ్ట్‌గా ఇచ్చారు. సినిమా హిట్ అయితే గిఫ్టులు ఇస్తారు కానీ.. ఇలా కథ నచ్చిన వెంటనే గిఫ్ట్ ఇవ్వడం మొదటి సారి చూశాను. ప్రదీప్‌గారు చాలా గ్రేట్. అర్చన గారు మంచి కథలు అటు తమిళం, ఇటు తెలుగులో విజయాలు అందుకుంటున్నారు. ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

**డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ..** 'ప్రదీప్ రంగనాదన్ రైటింగ్, యాక్టింగ్, డైరెక్షన్‌కు చాలా పెద్ద అభిమానిని. మూవీని అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.

**డైరెక్టర్ కిషోర్ తిరుమల మాట్లాడుతూ..** ప్రదీప్ రంగనాథన్ అద్భుతంగా నటించాడని అనిపిస్తోంది. అశ్వత్ టేకింగ్, స్టోరీ టెల్లింగ్ అద్భుతంగా ఉంటుంది. ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.


SRI LAKSHMI MOVIES
N.SRILAKSHMI PRASAD
SIVAKARTHIKEYAN IN
MADHARASI
AN A.R. MURUGADOSS FILM
AN ANIRUDH MUSICAL
SUDEEP ELAMON SREEKAR PRASAD
ARUN VENJARAMOODU KEVIN KUMAR SUNDAR RAJ ABHAY ANAND
VIGNESH SHIVAN DEEPALI NOOR PERUMAL SELVAM A R ABDUL RAZAK
SATHISH (AIM) V.SITTRARASU GOPI PRASANNAA ADESH KRISHNA BRINDA
KNACK STUDIOS PHANTOMFX PRIME FOCUS




**RNI No.APTEL / 2001/4894,** Chitranjali Telugu Film Weekly, Edited - Printed & Published by Aedula Jayapraksh, # 3, Filmnagar Co-operative Housing Society Complex, Film Nagar, **Hyd-500096.**